

మొగ్దుంపూర్ గ్రామం లోని నవ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజా మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.

## పి ఆర్ యు టి యు స్టేట్ అసోసియేట్ అధ్యక్షులుగా జి.శ్రీనివాస్ ఎన్నిక



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్, 8: నవాబుపేట్ యన్మన్ గండ్ల గ్రామ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం డాక్టర్ జి శ్రీనివాస్ పి ఆర్ యు టి యు ఎస్ తెలంగాణ రాష్ట్ర మహబూబ్ నగర్ జిల్లా నవాబు పేట్ మండలం నుండి పి ఆర్ యు టి యు స్టేట్ అసోసియేట్ అధ్యక్షునిగా డాక్టర్ జి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కౌన్సిల్ సమావేశ ఎన్నికల్లో ఈ కార్యక్రమంలో పి. శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు పి. దామోదర్ రెడ్డి రాష్ట్ర జి ఎస్ ఈ మరియు జి. మదన్ మోహన్ యాదవ్ పి ఆర్ యు టి యు టీఎస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు జి.సుధాకర్ రెడ్డి.సహకారం తో నవాబుపేట్ మండలం నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎనికైనటువంటి జి శ్రీనివాస్ మండల అసోసియేట్ అధ్యక్షుడు యాదయ్య, జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ గౌడ్, జి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## డీఎస్సీ లో జాబ్ సాధించిన గిరిజన విద్యార్థి విస్లావత్ అనూష



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్.8 : నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు సత్రోన్ పల్లి తాండ కు చెందిన విస్లావత్ చందర్ నాయక్, తార బాయి కుమార్తె విస్లావత్ అనూష డీఎస్సీ అర్హత పరీక్షల్లో 76.03 మార్కులతో జనరల్15 ర్యాంక్,ఎస్టి లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించింది,ఈనెల9న బుధవారం రోజు హైద్రాబాద్ లోని ఎల్ బి స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఉపాధ్యాయ నియామక పత్రం అందుకుంటున్నట్లు తెలిపారు.



## 163 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మక్తల్ అక్టోబర్ 08 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో 163 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఇందులో 156, మందికి కళ్యాణ లక్ష్మి, ఏడుగురికి షాది ముబారక్ చెక్కులను అందించగా.. దాదాపు రూ. కోటి 63 లక్షల పైగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం.. ప్రజా సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ డబ్బులను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ వాసుదేవరావు, ఆర్ఐలు విజయ్, భూపాల్ రెడ్డి , సిబ్బంది నవీన్ ,నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, కోళ్ల వెంకటేష్, గణేష్ కుమార్, బోయ రవికుమార్ ,కట్ట వెంకటేష్ ,మందుల నరేందర్, కావలి రాజేందర్, నూరుద్దీన్, ఫయాజ్, నగేష్ ,వాకిటి హనుమంతు, లాలా, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కేసీఆర్ పాలన వికాసం.. రేవంత్ రెడ్డి పాలన విధ్వంసం..

### - దావ వసంతసురేష్

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఓ సమావేశంలో ఆమె మాట్లాడుతు పేదోళ్ల కడుపు కొడుతు పెద్దోల్లకడుపునింపడానికి మూసి రివర్ ఫ్రంట్. అంటున్నారని రైతు రుణమాఫీ,రైతు బంధు,ఆసరా పెన్షన్ సహాయం పెంపు,కళ్యాణ లక్ష్మీ కి తులం బంగారానికి, పెంచడం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తదితర పథకాలకు డబ్బులు కేటాయించని ప్రభుత్వం మూసినది రివర్ ఫ్రంట్ కి 1లక్ష 50వేల కోట్లు ఎక్కడివి. అని ఆమె ప్రశ్నించారు. కార్పొరేట్ కాలేజీలను తనికి చేస్తున్న రాష్ట్ర మహిళ కమిషన్ ఒకసారి ప్రభుత్వ గురుకుల పాఠశాలలు ఎంత దారుణ పరిస్థితులలో ఉన్నాయో ఒకసారి వెళ్లి తెలుసుకుంటే ఆవేదన అర్థమవుతుంది.

జగిత్యాల జిల్లాకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధులే తప్ప..ఇప్పటి ప్రభుత్వం నయా పైసా కేటాయించలేదు. ఇవ్వలేదని ఆరు గ్యారెంటీలు కేవలం ఆర్భాటాలకే పరిమితమయ్యాయని హెద్దేవ చేశారు. గత పది సంవత్సరాల్లో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నామని.కానీ ఇప్పుడు ఆడపడుచులు బతుకమ్మ ఆడే ప్రదేశంలో కనీసం పరిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరుపలేని స్థితిలో నేటి ప్రభుత్వం ఉందని ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి, అభివృద్ధిని వదిలేసి పాలన గురించి కనీసం అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావడం దురదృష్టం కరం అని ఆమె అన్నారు. పేదల కడుపు కొట్టడం రేవంత్ రెడ్డి వంతు ఐతే వారిని కడుపున పెట్టుకొని కాపుడుకున్న నాయకుడు కేసీఆర్ గారేనని గర్వంగా చెప్పుకుంటాం. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్,మండల మహిళ అధ్యక్షురాలు స్పందన,కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,నాయిని మహేష్ గౌడ్,సాయి,మహేందర్,రాయికల్ మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదయ శ్రీ,మండల సమన్వయ కమిటీ సభ్యులు బర్కం మల్లేష్,దొంతి నాగరాజు, కంటే గంగారాం తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పొన్నం రమేష్



రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పొన్నం రమేష్ గౌడ్,అల్లీపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బొమ్మకంటి రవికుమార్ లను పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా నిమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్ రావు, అమర్నాథ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కార్యదర్శులు గా గాజంగి రాజేశం, లక్కడి రాజారెడ్డి లు ఎన్ని ఎన్నికైనట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ కి ఎన్నిక కావటం పట్ల రాయికల్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్య, కార్యదర్శి చెట్పల్లి బాపు రావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నావేని మల్లారెడ్డి, కార్యదర్శి దొంతి సతీష్, కడకుంట్ల అభయ్ రాజ్, ఊసకోలా రాము, సిలివేరి రమేష్ లు అభినందించారు.



## బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్

నిర్మల్ జిల్లా అక్టోబర్ 8 వాయిస్ టుడే : మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని హోటల్ మారుతి ఇన్ లో భాజాపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల ఆనంద్ గౌడ్ జిల్లా పర్యటనలో భాగంగా నిర్మల్ రావడం జరిగింది.వారిని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సభ్యులు పాడాల రాజేందర్ గౌడ్ లు కలిసి శాలువాలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.అనంతరం పై నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ లు ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు దేశంలోని 50/- పైగా ఉన్న బీసీలు కేవలం ఓట్లు వేయడానికి అన్ని పార్టీలలో జండాలు మోయడానికి మాత్రమే వాడుకుంటున్నారు అన్నారు చిన్న చిన్న పతకాలతో బీసీలను మోసగిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలంటే రాబోయే ఎన్నికలలో బీసీ లు ఐక్యం మై అధిక ఎంఎల్ఏ ఎంపీ స్థానాలలు గెలుచుకొని బీసీ ముఖ్యమంత్రిని చేసుకొనే విధంగా ముందుకు సాగాలన్నారు తెలంగాణ ప్రభుత్వం వెంటనే కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్ లను 42 -/- పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలన్నారు. అంతిమంగా రాజ్యాధికారం కోసం ఎస్సి ఎస్టీలను కలుపుకొని రాజ్యాధికారాన్ని సాధించుకునే విధంగా ముందుకు సాగాలన్నారు.




## పద్మ శాలి అన్నదాన సత్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### మహిళలకు బహుమతులు

వాయిస్ టుడే/యాదగిరి గుట్ట: యాదగిరిగుట్ట పద్మశాలి అన్నదాన సత్రం లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నా రు. మహిళా మణులు అందంగా తీరో క్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరూ కలిసి గౌరమ్మను చేసి బతుకమ్మను పెట్టి బంగారు బతు కమ్మ అంటూ ఉయ్యాల పాటలో పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ సంబరాలు ఘనంగా చేసుకున్నారు అందులో పాల్గొన్న జోగయ్య రచ్చ శ్రీనివాస్ కమిటీ అధ్యక్షులు కలిసి మహిళలకు మంగళహారతి ప్లేట్లు బహుమతులు ఇచ్చారు.

## ఘనంగా సంప్రదాయ బతుకమ్మ

రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో సాంస్కృతిక సాంప్రదాయ బతుకమ్మ పాటల సంబరాలను ఘనంగా నిర్వహించారు ఇటిక్యాల మిత్రబృందం సభ్యుల ఆధ్వర్యంలో ఈ తరం మర్చిపోతున్న బతుకమ్మ సంస్కృతిని సాంప్రదాయాలను ఉయ్యాల పాటలను నేటి తరానికి తెలియజేసే దిశగా ఈ కార్యక్రమం చెప్పినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో గల మహిళా మణులు పోటీలో ఉండగా గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు స్వామి రెడ్డి.చంద్ర శేఖర్.శ్రీనివాస్. మహేందర్ రెడ్డి. కె. శేఖర్. కె. వేణు.గంగ రెడ్డి.నీగ భూమేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.



## బాసర ట్రిపుల్ ఐటీ పరిరక్షణ కోసం రాజీ లేని పోరాటం చేస్తాం: OUJAC



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 8 : నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో ఓయు జెఎసి నాయకుడు సర్దార్ వినోద్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఎన్నో రాజకీయ కారణాలతో పాటు ఇక్కడి నాయకుల స్వార్థ ప్రయోజనాల వల్ల తమ ప్రాంతంలో ఎన్నో ఆకాంక్షలతో నెలకొల్పబడిన బాసర ట్రిపుల్ ఐటీనీ కొంత మంది అధికారులు,యూనివర్సిటీల ఇంచార్జి వీసీల పేరు మీద వచ్చి తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుని యునివర్సిటీ ప్రతిష్టను దిగజార్చే కుట్ర చేస్తున్నారని %ూఖజీూజ% అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ ఆరోపించారు ఇక్కడ బాసర ట్రిపుల్ ఐటీలో యునివర్సిటీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్/ కన్వోకేషన్ లాంటి కార్యక్రమాలు పెట్టకుండా, ఉద్యోగాలు సాధించిన వారికి అభినందన కార్యక్రమాలు పెట్టకుండా ఇంచార్జి వీసీ వేంకట రమణ తన వ్యక్తిగత ప్రతిష్ట కోసం ప్రభుత్వ%శీ%లో ఉన్నా కొంత మంది అధికారుల దగ్గర మార్కులు కొట్టేసే కార్యక్రమం పెట్టుకున్నట్టు తన ప్రయివేటు కార్యక్రమం లాగా హైదరబాద్ లో ప్రోగ్రామ్ లు పెట్టి లక్షల రూపాయల బిల్లులు చేసిన చరిత్ర నమోదు అయ్యి ఉందని, ఏనాడూ బాసర ట్రిపుల్ ఐటీని పట్టించుకోకుండా వాళ్ళ అవసరాల కోసం యూనివర్సిటీని వాడుకుని,యునివర్సిటీ ప్రతిష్టను దిగజార్చే కుట్ర చేసే ఎంతటి వారైనా చూస్తూ ఊరుకునేది లేదని చెప్పారు బాసర ట్రిపుల్ ఐటీ పరిరక్షణ కోసం రాజీ లేని పోరాటం చేస్తాం అని ఇంచార్జి వీసీ వేంకట రమణ చేసిన అన్ని అక్రమాలను బయట పెడతామని అన్నారు త్వరలోనే రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అక్రమార్కుల మీద కఠిన చర్యలు ఉంటాయని సమాచారం ఉందని,బాసర ట్రిపుల్ ఐటీ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేస్తుందని సర్దార్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం: రామగుండం సిపి



మందమర్రి అక్టోబర్ 8 (వాయిస్ టుడే) పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, అదేవిధంగా షార్ట్ ఫిలిం కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ శాంతి భద్రతల సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణపాయంగా పెట్టి పోరాడి వీరమరణం పొందిన పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించబడతాయని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన ( 3) ఫోటోలు, తక్కువ నిడివి మూడు నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీ సాయంత్రంలోగా కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఎన్ఐబి ఇన్స్పెక్టర్ కార్యాలయం లేదా పోలీస్ పిఆర్ఓకి అందజేయాలన్నారు. ఈ షార్ట్ ఫిలిం మూడు నిమిషాలు మించకూడదని,10x8 సైజు ఫోటోలను, షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో పూర్తి వివరాలతో అందజేయాలని అన్నారు. కమిషనరేట్ స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం డిజిపి ఆఫీస్ హైదరాబాద్ కు పంపించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం మరిన్ని వివరాల కోసం 8712656596,8712656587 నెంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో దాతల సహకారంతో సాయి భజన్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 8 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు పిల్లి ప్రభాకర్ పద్మావతి సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## గంజాయి సేవించే వారి ఇంట్లో నార్కోటిక్ డాగ్ ద్వారా తనిఖీలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 8 2024 (వాయిస్ టుడే) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లోని మంచిర్యాల జోన్ బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి నిర్మూలనే ప్రధాన లక్ష్యంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు గంజాయి సేవించే వారి ఇళ్లలో నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సి.ఐ. అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ చిన్న వయసులో చెడు వ్యసనాలకు గాంజాయి కి బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు. గంజాయి కి అలవాటు పడి ఆర్థికంగా శారీరకంగా అనారోగ్యం పాలవుతున్నారని, కొంత మంది యువత విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని సులభంగా డబ్బులు సంపాదించాలని చెడు ఆలోచనతో పక్క రాష్ట్రాల నుండి గంజాయి తీసుకువచ్చి విక్రయాలకు పాల్పడుతున్నారని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే గంజాయి సేవించే వారిపై చర్యలు తప్పావు ఎవరైనా గంజాయి విక్రయం చేస్తున్నట్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ అఫ్జలుద్దీన్ తెలిపారు. ఈ తనిఖిలో బెల్లంపల్లి 2 పట్టణ ఎస్సై మహేందర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

